# చంచల

బి.పి. కరుణాకర్



"రావ్ "

"........."

ఓ రావు గారూ ".

"ఊఁ."

"ఓ కథ చెబుతాను వింటావా ?"

"హూ "

"వినవా" ?

రావు కళ్ళు తెరిచాడు 'వినను' అన్నాడు.

నా కనుగుడ్లు పెద్దవి చేశాను 'ఎందుకు వినవు ?" అడిగాను.

"కాదూ కూడదంటే వింటాను."

"వెరీగుడ్. చెప్పగానే మాట వినాలి అం టున్నాను

రావు నాకు మరింత దగ్గిరగా జరిగాడు చెప్పు అన్నాడు.

అతని కళ్ళల్లోకి చూశాను. రావు కళ్ళల్లో ఆకర్షణ లేకపోలేదు. అయితే. చలపతి కళ్ళను మల్లె నిర్మలంగా ఉండవు.

మాపయిన ఫేనొకటే వనిగా తిరుగుతోంది. సాయంకాలపు ఎండ వెంటిలేటర్‌లోంచి గోడమీద పొడుగ్గా పడి నిద్రపోతోంది.

'టయిం ఎంతయి ఉంటుంది ? అడిగాను.

రావు వాచీచూసి. 'నాలుగూ ఇరవయి" అన్నాడు.

'సరిగ్గా అయిదంటే అయిదింటికి నేను వెళ్ళి పోవాలి."

"నో డౌట్. కథ చెప్పు .."

'మూడ్ పోయింది ఈ సారి ఎప్పుడయినా చెబుతాను.

'అదేంకుదరదు ఇప్పుడే చెప్పాలి."

తప్పదా ?"

"తప్పదు."

పరుపు మెత్తగా ఉంది.

రావు జీవితం, వడ్డించిన విస్తరి. కావలసినంత డబ్బుంది. చలపతికి ఏముందని ?

"అనగా అనగా ఒక అబ్బాయి. అతని పేరు సుబ్బారావు ఈ సుబ్బారావు నెమ్మదస్తుడు. చాల మంచివాడు సుబ్బారావుకు చంచల అనే అమ్మాయితో పరిచయం అవుతుంది. దాదాపు అన్ని ప్రేమ కథలూ ఒకేవిధంగానే ప్రారంభమవుతాయి ముగింపులు మటుకు కొన్ని విషాదాంతాలు, కొన్ని సుఖాంతాలు. వీళ్ళిద్దరి పరిచయం స్నేహంగా మారి . వింటున్నావా?"

"ఆఁ"

"స్నేహం ప్రణయంలోకి దిగింది సుబ్బారావు చంచలను చాలా ఇదిగా ప్రేమించాడు. చంచల అతన్ని ప్రేమించిందో, లేదో ఆ అమ్మాయికే తెలియదు ఎంచేతంటే చంచలకు ప్రేమంటే బొత్తిగా నమ్మకం లేదు పెళ్ళి చేసుకుని స్థిరపడి సుఖంగా ఖరీదుగా కాలం గడుపుదామన్న ఆశ ప్రయం బోలెడుంది. పెళ్ళికి కట్నం కావాలి. కట్నం యిచ్చేంత స్తోమత చంచల తండ్రికి లేదు. చంచల ముందు సుబ్బారావును చేసుకుందాం అను కుంది. కాని హఠాత్తుగా ఆమె మనసు మారిపో యింది. సుబ్బారావంటే ఏవగింపు లేదు. కాని ఇష్టం చచ్చిపోయింది. అతన్ని ఎవాయిడ్ చేయ సాగింది. చంచల ఎందుకు మనసు మార్చుకుందో తెలీని పరిస్థితుల్లో సుబ్బారావుఉండగా చంచల మరో అబ్బాయితో తిరుగుతూ కనిపించింది. "

"తర్వాత...?"

"నువ్వే సుబ్బారావయితే ఏం చేస్తావు ?"

"నేనే సుబ్బారావునయితే టాలరేట్ చేయ లేను. అక్కడే చంచల గొంతుపిసికి చంపేస్తాను

నా హృదయం కలుక్కుమంది.

దట్సాల్. . ఇక కథను పొడిగించదల్చు లేదు. కొంతమందితో స్నేహం విడబెట్టకోవా లంటే మన అభిప్రాయాలు చంపుకుంటుండాలి.

"కథ అయిపోయిందా ?"

"అయిపోయింది."

"ఈ కథ నాకెందుకు చెప్పావు ?"

ఈ ప్రశ్న రావు నన్ను అడుగుతాడని నేను ఊహించలేదు. ముందుకువంగి చటుక్కున అతని పెదాలమీద ముద్దుపెట్టుకున్నాను. నవ్వి ... పాస్ కాలేదా ?' అన్నాను.

నమ్మాడో లేదో?

గదిలో గాలి చల్లగా తిరుగుతోంది

రావు భుజం మీద తల ఆనించి ... కున్నాను చలపతి ఆలోచనల్లో మెదులుతున్నాడు. నేను కాదనను. చలపతి మంచివాడు. ఎందుకో ఆ మంచితనం నేను భరించలేకపోయాను. అప్పటి ఏటో ఉదయంనుండి చలపతి ఆలోచనలు నన్ను పిచ్చిగా కమ్ముకుంటున్నాయి. చలపతిని చూసి చాలా రోజులయింది. మా ఇంటి వెనక తులసికోట ఉంది. తులసికోట మీంచి పయికి చూస్తే చలపతి గది కిటికీ కనిపిస్తుంది. ఇప్పుడు తులసిచెట్టు లేదు. ఎండిపోయింది. చలపతి గది కిటికీ వంక చూడా లంటే . నాకు భయం గుబులు కలుగుతాయి.

అరగంట తర్వాత అద్దంముందు నుంచొని చెరిగి పోయిన తల దువ్వుకుంటూంటే రావు అడి గాడు "మీ ఇంట్లో ఎవరికీ నీ మీద అనుమానం లేదు కదూ ?"

తల అడ్డంగా ఆడించాను ఊహూఁ' అని నవ్వేను ప్రశ్నలో గుచ్చాను. పొడుగాటి అద్దంలో ప్రక్కగా నన్ను నేను చూసుకున్నాను మా ఇంట్లో కూడా చిన్న అద్దముంది ఆ అద్దంలో నేనెంత అందంగా ఉన్నట్టు కనిపిస్తాను. ఈ అద్దంలో మామూలుగా అందవిహీనంగా కనిపిస్తున్నాను. ఈ తేడా ఏంటో నా ఊహకు అందడంలేదు.

రావు నా దగ్గిరగా వచ్చి నుంచున్నాడు. మళ్ళీ ఎప్పుడు కలుద్దాం ?" అడిగాడు.

'వీలు చిక్కగానే హఠాత్తుగా ఆటో రిక్షా ఎక్కేసి నీ రూంకు వొచ్చేస్తాను సరేనా ?"

సరే అని రావు నానడుం మీద చేతులువేసి నన్ను దగ్గరకులాక్కున్నాడు పెదాలుఅందించాను ముద్దు పెట్టుకున్నాడు.

"టయిం అవుతోంది నేను వెళ్ళాలి ఆలస్యం అయితే అక్కడ నా ఇంట్లో కొంపలు అంటుకు పోతాయి" అన్నాను చిన్నగా

"ఏ సమయంలో నాకే లోకం భయం గుర్తుంది దాపడు నువ్వు వెళ్ళాలి అవునా నిన్ను వదల బుద్ధి కావడంలేదు " అన్నాడు రావు.

సరిగ్గా చలపతి ఇవే మాటలు అంటూండేవాడు. ఈ లోకంలోని ప్రతి ప్రియుడూ తన ప్రియురాలితో ఇట్లానే మాట్లాడుతాడేమో

రావు గదికి తాళం వేశాడు

రోడ్డు మీద కొచ్చేము

ఎక్కింటిలోని వాళ్ళు నన్ను అదే పనిగా చూస్తున్నారు. చీరకొంగు భుజాలనిండా కప్పుకున్నాను స్టయిల్‌గా రావు ప్రక్కనే నడవసాగాను

రావు సిగరెట్ వెలిగించాడు.

చలపతి సిగరెట్లు తాగడు

రావు ముఖంలోకి చూశాను గంభీరంగా ఉంది. కుడి ప్రక్క నుండి చల్లటిగాలి విసురుగా వీస్తోంది. సూర్యుడు బంగళాలను చాటు చేసుకున్నాడు.

"ఆటోరిక్షగాని టాక్సీగాని ఎక్కుదాం" అన్నాడు రావు

"వద్దు మియర్ వేస్టాఫ్ మనీ దక్కన్ వెళ్ళే బస్ ఎక్కుదాం "

"దక్కన్‌లో మీకు తెలిసినవాళ్ళు ఎవరయినా కలిపిస్తేనో"

"దక్కన్ ఏరియాలో నాకు తెలిసినవాళ్ళు చాల తక్కువ అదే మహాత్మాగాంధీ రోడ్డులో అయితే పరిచయస్తులు చాలమంది తగుల్తారు"

నవ్వుతున్నాం

"ఐ సి హెచ్ లో కాఫీతాగిపెడదాం "

"కాఫీ తాగేందుకు నాకు ఎటువంటి అభ్యంతరం లేదుకాని ఆలస్యం అవుతుంది వొద్దు" అన్నాను

అంతలో ఖాళీ ఆటోరిక్ష ఎదురుగా వస్తోంది రావు చేయెత్తి పిలిచాడు రిక్ష మా ప్రక్కగా ఆగింది రావు రిక్షలో కూర్చుని ఎడమప్రక్కకు జరిగి రా అన్నాడు

కూర్చున్నాను "

రిక్షవాలా మీటర్ తిప్పి రావు వంక చూశాడు

సంగం బ్రిడ్జి అన్నాడు రావు

రిక్ష కదిలింది

ఫర్గూసన్ కాలేజీ దాటి రిక్ష మలుపు తిరిగింది

వెలుతురు పలచనవుతోంది

ఇద్దరం మౌనంగా ఉన్నాము

సంగం బ్రిడ్జి రిక్ష దగ్గరకొచ్చి వెనక్కి పారిపోతుంది పూరి పాకలు దాటి పోలీస్ స్టేషన్ దగ్గరకొస్తుంటే రిక్ష డ్రయివర్ తల తిప్పి రావు వొంక ఎక్కడన్నట్లు చూశాడు

ఇరానీరెస్టారెంటు ఎదురుగా ఉన్న బస్ స్టాప్ దగ్గ ఆపు అన్నాడు రావు

రిక్ష గేరు మారింది

నిమిషం తరాత రిక్ష బస్‌స్టాప్‌కు అవతల

(మిగతా 42 వ పేజీలో)



ఫొటో పి ఎస్ రావు (భోపాల్)

# సాధుపదవర్తి ఘటకార చక్రవర్తి

ఆదివరాహంబు మేదిని నెత్తిన మూర్తి కొప్పడగ దామమ్మెమోయు
బ్రథమవేళల సృష్టిచేసినయట్లు ఘటకోటు లుత్సాహగరిమఁజేయు
విష్ణుచక్రంబు వేడుక ద్రిప్పెడు చాట్పున బలుమారు సారెఁద్రిప్పు
బయలిపురంబులు భర్గుండుగాల్చిన ఠంబునూపట్ల వావంబు గాల్చు

గపివరుడు పర్వతంబులు గమిచితెచ్చి-కుప్పలిడురీతిఁ గుండలు కుప్పవెట్టు
నవి దివియువిఘాతకాండంబు లడంచునరణి సాధుపదవర్తి ఘటకారచక్రవర్తి

కాగు మజ్జిగముంతయు గడవగూన - బానపెనలుయు బుడిగెలు పరపుచట్టి
కడవ ముంత కరిగెదుత్త పిడత గురిగి-కుందెలటికయు మూకుడు కిందెప్రమిద

చెవుల పెనంబు గోలముమ జిల్లులపిబ్బియు దోసితొట్టియుం
గువిచిలు మూతమూలయుగు గుమ్మెతయందవు ధూపపాత్రమై
నవరని బూజిపెందొనయు సానికెయుప్పు కమండలంబు నే
డొవతె వకంబిదుత్త వెరదుల్చియుగప్పెరపంటులాదిగన్

తిర్రి పూడెలు కులుకులు త్రేటగట్లు - గరల మురుపులు వడిగట్లు కిరుడుకట్లు
బొద్దుటీగలు నమవులు మొదలుగా గ - బనులు నిర్మించు గుండలపైవతండు

(హంస విం్శతి)

# చంచల

(39 వ పేజీ తరువాయి)

ఆగింది బస్‌స్టాప్‌లో చిన్న క్యూ ఉంది. ముందుకు వొంగి నాకు తెలిసిన వాళ్ళెవరైనా ఆ క్యూలో ఉంటారేమోనని చూశాను. ఊహూ నాకు తెలిసిన వాళ్ళెవరూ కనిపించలేదు నా హృదయం వేగంగా స్పందిస్తోంది.

"టయం ఎంతయింది?" చిన్నగా అడిగాను.

"అయిదూ పదిహేను" అన్నాడు రావు.

"నేనిక దిగుతాను."

"సరే. వొచ్చే ఆదివారం సాయంత్రం ఆరు గంటలప్పుడు లతీఫ్ రెస్టారెంట్ దగిరకు రాకూడదూ?"

"వొచ్చే ఆదివారం సాయంత్రం కదూ."

"అవును."

"ప్రయత్నిస్తాను" అని రిక్షా దిగాను.

"థేంక్యూ" అన్నాడు రావు.

రిక్షా ఒక్క కుదుపుతో కదలి వెనక్కి తిరిగి చూస్తే దూరంగా వెళ్ళిపోతోంది

అసలు ఎందుకు వెళ్ళిపోయాం అన్నాను.

నాలుగో నెంబరు బస్సు కీచుగా ఆగింది. స్టాప్‌లో ఆగకుండా వెళ్ళిపోయింది

దుమ్ము తగ్గింది.

రోడ్డు దాటాను ఫుట్‌పాత్‌మీద అడుగు పెట్టబోతూ. షాక్ కొట్టినదానికిమల్లె ఆగాను. తలెత్తాను.

చలపతి ఎదురుగా నుంచొని ఉన్నాడు.

నా హృదయస్పందన కొంతకాలం స్తంభించింది.

నేను రిక్షా దిగడం రిక్షాలోని రావునూ చలపతి చూసే ఉంటాడు.

చలపతి పెదాలు చిన్నగా కదిలాయి ఏదో అనబోయాడు. అనలేదు. చిన్నగా నవ్వాడు ఆ నవ్వు అతని పెదాలుదాటి రాలేదు మధ్యలో విరిగి అతని కళ్ళల్లోంచి జారి నా గుండెలో అతి చిన్నతంగా గుచ్చుకుంది.

చలపతి అడ్డం తొలిగాడు.

నాకు చలపతి పరిచయమయిన కొత్తలో చంచల కథ అతనికి చెప్పి నువ్వే ఆ భర్తవయితే ఏం చేస్తావని అడిగినప్పుడు "ఏమీ చేయను. ఒకరి జీవితం అన్యాయం అయిపోడానికి కారణం మరొకరు ఎప్పుడూ అయి ఉండకూడదు. ముఖ్యంగా స్త్రీ అన్యాయం అయిపోడానికి స్త్రీకి మంచో చెడో. తనకేం కావాలో తెలుసుకునే స్వాతంత్ర్యం ఉండాలి అన్నాడు చలపతి

★

## తోడు - నీడ



ఫోటో: ఎ. వి. వి నరసింగరావు, నెల్లూరు.

ప్రకృతి వింతలు

# భూమిలోని బంగారాన్ని పీల్చుకొనే చెట్లు!

ఇటీవలి పరిశోధనలవల్ల రష్యను శాస్త్రజ్ఞులు ఒక అద్భుతమైన విషయాన్ని కనుగొన్నారు

మధ్య ఆసియాలోవున్న మొక్కలుకొన్ని బంగారాన్ని ఏరుకుని జీర్ణంచేసుకుంటాయట! లోతులో అంతర్వాహినిగావున్న వీటిని ఇవి వేళ్ళతో పీల్చుకునేటప్పుడు భూమిలోవున్న అనేకలోహాలను చెట్లూ వనమూలికలూ ఒక్కొక్కటి ఒక్కొక్కలోహాన్ని మోపించి తములో ఇముడ్చుకుంటాయి. కూరగాయలుగా వుపయోగించే చెట్లు ఇనుమును ఇముడ్చుకోవటమే కాకుండా. అది మనుష్యులు జీర్ణంచేసుకోగలిగిన పదార్థంక్రింద మార్చి నిల్వచేసుకొంటాయి అరటికాయలలోనూ గోంగూరలోనూ ఇనుము ఎక్కువగా వుంటుందన్న సంగతి చాలామందికి తెలును. అయితే కొన్నికొన్ని చెట్లకు బంగారమంటే అమితమయినయిష్టం అంతేగాక ఈ చెట్లకు బంగారాన్ని జీర్ణంచేసుకునే శక్తిఎక్కువగా వుందంటే ఒకటన్ను చెట్లలో 2 గ్రాములనుండి 11 గ్రాములవరకూ బంగారం వుంటుందట అసలు నాసిరకం గనులలో వుండే భూమిలో వుండే బంగారం ఇంతకంటే చాలతక్కువ.

చాలా పురాతనకాలంనుంచీకూడా అన్ని దేశాలలోనూ, కొన్నికొన్ని చెట్లల్లో బంగారం వుంటుందని వైద్యశాస్త్రాలలో వుండటమూ లేక గుడ్డినమ్మకం వుండటమూ వుంటూనే వుంది. అయితే ఈనాటికి ఆ విషయాన్ని శాస్త్ర పరిశోధనలద్వారా ఋజువుచేశారు

ఈ పరిశోధనలవల్ల ఉపయోగకరమైన ఇంకొక్క అదనపు విషయంకూడా నిర్ధారణ అయింది ఇన్నాళ్ళనుంచి ఫలానిఫలాని మొక్కలో కొంతబంగారం వుంటుందని నమ్మకము వుండటమేతప్ప, ఆ చెట్టుయొక్క వేరులో వుంటుందో కాండంలో వుంటుందో, పువ్వులో వుంటుందో కాయలో వుంటుందో, ఆకులోవుంటుందో వివరంగా తెలియలేదు ఇప్పుడు బంగారాన్ని జీర్ణంచేసుకునే ప్రతి చెట్టుకూడా, ఈ బంగారాన్ని తమ ఆకులలోనే నిల్వచేసుకుంటుందనికూడా కనిపెట్టారు. అంచేత వైద్యానికయినా మరే ప్రయోజనాలకైనా, ఈచెట్ల ఆకులను వుపయోగించడమే శ్రేష్ఠమనికూడా నిర్ధారణఅయింది. ఈ చెట్లన్నీకూడా మధ్య ఆసియాలోనే ఎక్కువగా వున్నాయి.